


ప్రపంచ మానవాళికి పెనుసవాలుగా మారుతున్న టీబీ అంతం మన పంతం కావాలి..'యస్ వి కెన్ ఎండ్ టీబీ..' అనేది ప్రాణాంతక టీబీ( ట్యూబర్ కిలోసిస్) పట్ల 2023వ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వ నినాదం..అందుకే ఏడు వేల ఏండ్లుగా మానవాళిని ఇబ్బందులు పెడుతూ కేవలం గాల్లోనే ప్రయాణించి, దగ్గు, తుమ్ము, తుంపర్ల ద్వారా, సహజీనవం ద్వారా అంటువ్యాధిగా ఉంటూ వస్తోన్న టీబీ పట్ల ప్రపంచ వ్యాప్తంగా వైద్యులు నిరంతర పోరు సాగిస్తూనే ఉన్నారు.

అంతర్జాతీయ లెక్కల ప్రకారం ప్రతీ ఏడాది 10మిలియన్ల మందికి టీబీ సోకుతోంది. అదే క్రమంలో 1.5మిలియన్ల మంది ట్యూబర్ కిలోసిస్‌కు బలైపోతున్నారు. కాగా 2015నుండి టీబీని అంతం చేసేందుకు గాను దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య రంగం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అతిత్వరలోనే న్యూ ఢిల్లీలో జరిగే కార్యక్రమాల్లో రెండు జిల్లాల క్షయ నివారణ అధికారులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రదానం చెయ్యనున్నది. ప్రపంచ టీబీడే సందర్భంగా కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం..

వనం నాగయ్య, కెరటం న్యూస్

# ప్రపంచ మానవాళికి
# పెనుసవాల్ టీబీ..

## క్షయ పట్ల అవగాహన ముఖ్యం..




టీబీ అనేది అంటు వ్యాధి. ఖమ్మం జిల్లాలో గత 2015నుండి క్రమంగా టీబీని నియంత్రిస్తూ వస్తున్నాము. ప్రజల్లో అవగాహన పెంచుతున్నాము. తాజాగా 2023వ సంవత్సరానికి గాను టీబీ నిర్మూలనలో ఖమ్మం జిల్లాకు బ్రౌంజ్ మెడల్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే సగటున 20శాతం మేరకు టీబీని తగ్గించ గలిగాం. ప్రపంచ వ్యాప్తంగా టీబీపై ఒక సమగ్ర అధ్యయనంతో వైద్య నిపుణులు టీబీ అంతం మన పంతం అనే నినాదంతో పనిచేస్తున్నారు. భారతదేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంలోని వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాకు బ్రౌంజ్ మెడల్ రావడం మంచి పరిణామం. రాబోవు రోజుల్లో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా , రాష్ట్ర వైద్యరంగంలోని ప్రముఖుల సహకారంతో ప్రజలను చైతన్యం చేస్తాం.

- డా.వరికూటి సుబ్బారావు,
**ప్రముఖ పల్మనరీ స్పెషలిస్టు, జిల్లా క్షయనివారణ అధికారి**

- ఏడు వేల ఏండ్లుగా మానవాళిని వెంటాడుతున్న మహమ్మారి
- ప్రతీ ఏడాదీ 1.5మిలియన్ల మందిని కాటేస్తున్న ట్యూబర్‌కిలోసిస్
- టీబీపై ప్రపంచ వ్యాప్తంగా వైద్యుల సమరం
- మార్చి 24, 1882న టీబీ గుట్టు విప్పిన డా. రాబర్ట్ కాక్
- దేశ వ్యాప్తంగా టీబీ నిర్మూలనలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు అవార్డులు

### టీబీ గుట్టు విప్పిన డా.రాబర్ట్ కాక్..


క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి. ఇది ఊపిరితిత్తులకు సంబంధించినదైనా, చర్మము నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా ఈవ్యాధి వచ్చే అవకాశం ఉంది. భారతదేశంలో దీర్ఘకాలిక రోగాలలో ప్రధానమైనది ఈ క్షయవ్యాధి. మైకోబాక్టీరియా లేదా మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమివలన ఈ వ్యాధి వస్తుంది. క్షయవ్యాధి సోకని శరీరావయవాలు క్లోమము, థైరాయిడ్ గ్రంథి, జుట్టు. మిగిలిన అవయవాలన్నింటికి క్షయవ్యాధి కలిగే అవకాశం ఉంది. ఈ వ్యాధి ప్రధానంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. డా. రాబర్ట్ కాక్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటిసారిగా మార్చి 24, 1882 న గుర్తించారు. ఇందుకుగాను 1905 లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. ఈ సందర్భం గా ప్రతి సంవత్సరం మార్చి 24 న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించ బడుతుంది. సూక్ష్మ క్రిముల్ని గుర్తించ డం



వీటిలో ముఖ్యమైన పరీక్షలు. కొద్ది నెలల తేడాలో ఆకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, రాత్రి పూట స్వల్పస్థాయిలో జ్వరం రావడం, జ్వరం వచ్చినప్పుడు బాగా చెమట పట్టడం, నెలల తరబడి తగ్గని దగ్గు వంటివి ముఖ్యమైన రోగలక్షణాలు.

**ఏడు వేల ఏండ్లుగా మానవాళిపై క్షయ దాడి..**

ఎప్పుడైతే క్షయ జబ్బు ఉన్నవారు దగ్గినా, తుమ్మినా లేదా పూసినా, గాలి ద్వారా వేరే వారికి అంటుకుంటుంది. ప్రపంచ జనాభాలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి ఈ వ్యాధి సోకుతుంది. ప్రస్తుతం క్షయ నిర్ధారణకు వ్యక్తుల నుంచి నమూనాలు సేక రించి, పరిశోధన శాలల్లో బ్యాక్టీరియాను అభి వృద్ధి చేస్తున్నారు. దీనికి దాదాపు ఎనిమిది వారాల సమయం పడు తుంది. ఇంతకంటే వేగంగా పనిచేసే పరీక్షలు ఉన్నప్పటికీ అవి అన్ని రకాల క్షయ బ్యాక్టీరియాలను గుర్తించలేవు. క్షయ వ్యాధి నిర్ధారణకు ఇకపై వారాల కొద్దీ వేచి ఉండాల్సిన అవసరం లేదు. కేవలం ఒక్క గంటలో వ్యాధి తాలూకా బ్యాక్టీరియాను గుర్తించేందుకు డీఎన్ఏ ఆధారిత పద్ధతిని అభివృద్ధి చేసినట్లు బ్రిటన్ హెల్త్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హెచ్‌పీఏ) శాస్త్రవేత్తలు ప్రకటిం చారు. ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా 7 వేల ఏళ్లక్రితమే మనుగడ సాగించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఐరోపాలో ఏడువేల ఏళ్లక్రితమే అత్యంత ప్రాచీన క్షయ కేసు ఉన్నట్లు స్వెగెడ్ విశ్వవిద్యాల యానికి చెందిన పరిశో ధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్‌ట్రోఫిక్ పల్మనరీ ఆస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తు రికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణ హంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్థిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్థిపంజరాల్లో హెచ్‌పీవోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. డీఎన్ఏ, లిపిడ్స్ పరీక్షలు చేపట్టడం ద్వారా క్షయకు సంబంధించిన బ్యాక్టీరియా మనుగడను నిర్ధరించారు. ఇప్పటి వరకూ హెచ్‌పీవో, క్షయకు సంబంధించి ఇదే అత్యంత ప్రాచీన కేసుగా భావిస్తునట్లు పరిశోధకులు మాసన్ పేర్కొన్నారు.



## వైద్యుల సూచనలు కీలకం..



మైకో బ్యాక్టీరియమ్ కంటికి కనిపించని విధంగా తుంపర్లు, దగ్గు, తుమ్ములు తదితర కారణాలతో టీబీ వ్యాపిస్తుంది. ప్రధానంగా పల్మనరీ టీబీ, ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీ అనేది వెంటాడుతున్నాయి. క్షయవ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యం. అందులో భాగంగా కోవిడ్ నిబంధనల మాదిరిగానే చేతులను శుభ్రంగా, తరచుగా కడగాలి. దగ్గినప్పుడు మోచేయి నోటిని రుమాలతో కప్పడం. వ్యాధి ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలకు దూరంగా ఉండ టం. వ్యాధి కి వైద్యుడు సూచించిన మందుల న్నింటినీ సరిగ్గా తీసుకోవడం. క్షయ (టిబి) వ్యాప్తిని ఆపడానికి అత్యంత ముఖ్యమైన చర్యలు సరైన వెలుతురు ( వెంటిలేషన్) కలిగి ఉండటం, వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం ముఖ్యం.

**- డా. జి.శ్యామ్‌కుమార్, ప్రముఖ పల్మనాలజిస్ట్,**
**శ్రీ బాలాజీ చెస్ట్ హాస్పిటల్స్ వైద్యులు**

## చిన్నారుల్లో మూడు విధాలుగా టీబీ వ్యాప్తి..



టీబీ అనేది చిన్నా రులనూ వెంటాడు తోంది. ముఖ్యంగా పెద్దలు, ఇంట్లో ఉండే టీబీ పేషెం ట్ల వల్లనే చిన్నారుల కూ తప్పడం లేదు. ఒక్కోసారి చిన్నారులు మృత్యువాత కూడా పడుతున్నారు. ఇంట్లో టీబీ పేషెంట్ ఉంటే వారి ద్వారా పిల్లలకు వచ్చే ప్రమాదం ఉంది. పిల్లల్లో అబ్డామిన్ టీబీ, (చెస్ట్ పల్మనరీ టీబీ, మెనింజైటిస్ (మెదడు వాపు) టీబీ వ్యాపిస్తోంది. మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్(ఎండీఆర్) టీబీ డిఫాల్టర్లు మళ్లీ మందులు వాడినా అవి పని చేయవు. ఇలాంటి వారి వల్లనే మరింత మందికి తెలియకుండానే టీబీ పేషెంట్లుగా మారిపోతున్నారు. దీనిపై మనందరం బాధ్యతగా వ్యవహరించి పేషెం ట్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

**- డా.ప్రదీప్‌కుమార్ కూరపాటి,**
**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ఖమ్మం**

## ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 10మిలియన్ల మందికి టీబీ

ఐక్యరాజ్య సమితి తన నివేదికలో ప్రతి సంవత్సరం, 10 మిలియన్ల మంది క్షయవ్యాధి (టిబి) తో అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ వ్యాధి . నివారించదగిన, నయం చేయగల వ్యాధి అయినప్పటికీ, ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది మరణిస్తున్నారని, ప్రపంచంలోని అంటువ్యాధుల్లో ఇది ఒకటని ఐక్యరాజ్య సమితి పేర్కొనున్నది. క్షయవ్యాధి (టిబి) తో అనారోగ్యానికి గురయ్యే వారిలో ఎక్కువ మంది తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, అయితే ప్రపంచవ్యాప్తంగా మనుగడలో ఉంది. బంగ్లాదేశ్, చైనా, భారతదేశం, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాలలో కనిపిస్తారు. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది టిబి బ్యాక్టీరియా బారిన పడ్డారని అంచనా వేయబడింది, కాని చాలా మందికి టిబి వ్యాధి అభివృద్ధి చెందదు, కొంతమంది సంక్రమణను నివారిస్తారు టిబి బ్యాక్టీరియా సోకిన వ్యక్తులు టిబితో అనారోగ్యానికి గురయ్యే జీవితకాల ప్రమాదం 5 నుండి 10శాతం వరకూ ఉంటుంది. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో ఎయిడ్స్ (హెచ్‌ఐవి), పోషకాహార లోపం, మధుమేహ వ్యాధి బారిన ఉన్నవారు, పొగాకు ఉపయోగించే వ్యక్తులు ఉన్నవారు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది.

## కేంద్ర ప్రభుత్వ నినాదం మన నినాదం కావాలి...



2023వ ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం 'యస్ వి కెన్ ఎండ్ టీబీ..' అనే నినాదంతో టీబీ అంతానికి ఒక సమగ్ర విధానాన్ని రూపొందించింది. ఆ నినాదం మనందరి నినాదం కావాలి. మనిషి శరీరంలోని గోర్లు, వెంట్రుకలు తప్ప దాదాపు అన్ని ఆర్గాన్స్‌కు వ్యాపించే క్షయను నివారించేందుకు మన వంతుగా కృషిచేయాల్సిన అవసరం ఉంది. ఈ వ్యాధిని ఎంత తొందరగా గుర్తించి మందులు వాడితే అంత తొందరగా పేషెంట్ కోలుకోవడమే కాకుండా ఈ పేషెంట్ వల్ల వేరొకరికి రాకుండా ఉంటుంది. విపరీతంగా రోజుల తరబడి దగ్గు, తెమడలో అప్పుడప్పుడు రక్తపు చారలు, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం, నీరసం తదితర లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉంది.

**- డా.కొప్పు ధనమూర్తి, సీనియర్ పల్మనాలజిస్ట్,**
**కొప్పు చెస్ట్ హాస్పిటల్ వైద్య నిపుణులు**

## షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రమాదమెక్కువ..



ఎవరైతే హెచ్‌ఐవీ, క్యాన్సర్, షుగర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారో, రోగనిరో ధక శక్తి తక్కువ కలిగి ఉన్నారో వారికి తొందరగా టీబీ ఎటాక్ అయ్యే అవకాశాలున్నాయి. టీబీ నియం త్రణకు ప్రపంచములోని కొన్ని దేశాలు బాసిల్లస్ కాల్మెట్-గెరిన్ (బిసిజి) అని పిలువబడే టిబి వ్యాక్సి న్ను ఉపయోగిస్తాయి. మెనింజైటిస్, మిలియరీ క్షయ అని పిలువబడే వాటిని నివారించడానికి టిబి అధిక శాతం ఉన్న దేశాలలోని పిల్లలకు వ్యాక్సిన్ ఎక్కువగా ఇవ్వబ డుతుంది. ఈ టీకాకు అవసరమైన చర్మ పరీక్షలను చేయడం జరుగు తుంది. ఒక్కోసారి స్టెరాయిడ్స్ ఇచ్చిన పేషెంట్లలో టీబీ ఎక్కువగా ప్రభలే అవకాశం ఉంది.

**- డా. కావ్యచంద్ యాలమూడి,**
**ఎండో క్రైనాలజీ వైద్యురాలు, డయాబెటాలజిస్ట్**